జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, ఫిబ్రవరి 16, 2026 పేజీలు: 4





## కమనీయం.. రమనీయం భ్రమరాంబ మల్లికార్జునుల కళ్యాణం




-సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా చెంచు జాతర
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే దంపతులు

2లో

## కొల్లాపూర్‌లో కమలం పువ్వు పార్టీకి

# కష్టకాలం





### స్థానిక ఎన్నికల్లో ఆశించినన్ని ఫలితాలు
### మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరవలేదు
### ప్రచారం తక్కువ నాయకత్వ లోపం ఎక్కువ

కొల్లాపూర్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి

కొల్లాపూర్ పట్టణ మునిసిపాలిటీలో 19 వార్డులు ఉండగా మునిసిపల్ ఎన్నికల్లో 19 వార్డులలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీలలో ఉన్నారు కానీ ఒక్కటి కూడా మునిసిపల్ కౌన్సిలర్గా ఖాతా తెరవలేదు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు 19 వార్డులలో పోటీ చేయగా వారికి వచ్చిన ఓట్లు సంఖ్య మొత్తం 896 ఓట్లు కాగా ఒకటి కూడా బోని చేయని కమలం పువ్వు. ఇది ఇలా ఉండగా 6. వ వార్డు బిజెపి

- మిగతా 2లో..

## మ్యాండిటరీ పేరిట.. గ్యాస్ ఏజెన్సీ

# దోపిడి






-పట్టించుకోని పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు
-లక్ష్మీ ప్రసన్న గ్యాస్ ఏజెన్సీ వారు ఆడిందే ఆట పాడిందే పాట
-డోర్ డెలివరీ చేసేటప్పుడు అదనంగా దోపిడీ
-పట్టణంలో సర్వత్రా అనేక విమర్శలు

2 లో



## కొల్లాపూర్‌లో కమలం పువ్వు పార్టీకి

# కష్టకాలం

అభ్యర్థికి వార్డులో వచ్చిన ఓట్లు 137 వచ్చాయి. అలాగే 11వ వార్డులో 193 ఓట్లు బిజెపి అభ్యర్థికి రావడం జరిగింది. అనంతరం 19 వార్డులలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ప్రజా ప్రతినిధుల సహకారం లేకపోవడం వలన బిజెపి పార్టీ అభ్యర్థులశీ నష్టపోయామని వారి వార్డులలో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్న అన్న ఆలోచన ఉంది అన్నట్టు వార్డులలో ఉన్న ప్రజల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మిగతా
ప్రాంతాల కంటే బిజెపికి కొల్లాపూర్ లో పార్టీ నష్టపోయిందని కొల్లాపూర్ ప్రజల అభిప్రాయాలు వ్యక్తం చేశారు.పార్టీ క్యాడరు అభిమానులు ఉండగా ఓటు వేయించడానికి ఆరు అంగ బలం మిగతా పార్టీల్లాగా సరైన నాయకత్వం లేకపోవడం వలన బిజెపి పార్టీ అభ్యర్థులు ఓడిపోతున్నారని కొల్లాపూర్ ప్రజల అభిప్రాయం, మేధావులు రాజకీయ నేతలు చాయ్ హోటల్ దగ్గర బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు గుసగుసలు గా మాట్లాడుకున్నా చర్చలు కొల్లాపూర్ లో కొనసాగాయి. భారతీయ జనతా పార్టీలో ఉన్న కార్యకర్తలు నాయకులు లీడర్లు అందరు కూడా నాయకత్వాన్ని ఎదిరించలేక అనలేక మింగలేక కక్కలేక ఎవరికీ చెప్పుకోలేక తనలోన తానే విషం మాదిరిగా కడుపులో దాసిపెట్టుకుంటున్న పార్టీ క్యాడర్, అనంతరం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రభుత్వము ఉన్నది తెలంగాణలో 8 మంది ఎంపీలు ఉన్నారు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కరోనా వచ్చిన దగ్గరి నుండి ఉచిత రేషన్ బియ్యం సరఫరా ప్రజలకు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. ఉచిత రేషన్ బియ్యం ప్రజలకు అందిస్తున్న భారతీయ జనతా పార్టీకి కొల్లాపూర్ మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు ఎందుకు వేస్తాలేరు అన్న చర్చలు కొల్లాపూర్ లో మొదలు అయినవి.మళ్లీ 2028 సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పగ్గాలు చేపడుతుంది అని గొప్పలు పలుకుతున్న భారతీయ జనతా పార్టీ శ్రేణులు నాయకులు లీడర్లు. కొల్లాపూర్ కు ఐకాన్ కేబుల్ బ్రిడ్జి తీసుకో వచ్చినది భారతీయ జనతా పార్టీ. అలాంటప్పుడు భారతీయ జనతా పార్టీపై ప్రజలు ఎందుకు పోతున్నారని మేధావులు వ్యాపారవేత్తలు విద్యావంతులు మధ్యన చర్చలు మొదలయ్యాయి. మళ్లీ రేపు రాబోయే జెడ్పిటిసి ఎంపిటీసీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఏ తీర్పు ఇస్తారో వేచి చూద్దాం .తరువాత వార్త కథనం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లోఉంటుంది,అప్పటి దాకా వేచి చూద్దాం.

## కమనీయం.. రమనీయం
## భ్రమరాంబ మల్లికార్జునుల కళ్యాణం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
మహాశివరాత్రి పర్వ దినోత్సవం సందర్భంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం రమణీయంగా సాగింది. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలోని అప్పాపూర్ నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుల ఆరాధ్యదైవమైన భౌరపూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

లింగాల మండలంలోని నల్లమల్ల కీకారణ్యంలో నెలకొని ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పురాతన ఆలయంలో కల్యాణోత్సవంనిర్వహించుకోవడం చెంచుల సనాతన సంప్రదాయం ప్రకారం నిర్వహించారు రాష్ట్రంలోని నలుమూలల నుంచి చెంచులు భారీగా తరలి వచ్చారు. వారి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం చెంచు పూజారులు వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పెళ్లి మండపం లోకి విగ్రహాలను తీసుకొచ్చారు.

ఎమ్మెల్యే దంపతులు పెండ్లి కొడుకు తరఫున చెంచు పెద్దలు పాల్గొని ఎదుర్కోళ్లు నిర్వహించారు. చెంచులు సంప్రదాయబద్ధంగా తప్పెట్లు తదితర మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ కట్టపై కల్యాణం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాతరలో సిబ్బందికి సలహాలు సూచనలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యా య్యారని, అందుకని అనుకున్నాంగానే ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులుపరిశీలించాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ. చెంచుల సంప్రదాయ పద్ధతిలో జాతర నిర్వహించడంఅభినందనీయమని, సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జాతరను విజయవంతం చేసిందని, అదే తరహాలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల టిటిపి ప్రాంతంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతరను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని ఎంపీ సందర్భంగా కొనియాడారు. చెంచుల జీవన ఆర్థిక స్థితిగతులు పంపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ. మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం ఉండాలని, ఇక్కడ జరిగే కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చెంచులు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వమని, చెంచు ప్రజల జీవన నైపుణ్యాలను ప్రతిబింబించేలా జాతర నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత లేకుండా నిధులను మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిధుల మంజూరుతో చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నల్లమల్ల అభివృద్ధికి నిధుల మంజూరు తో పాటు ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని చల్లగా చూడాలని, రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్లను మొక్కుకున్నట్లు, ఎమ్మెల్యే తెలిపారు.అంతకు ముందు అదనపు కలెక్టర్ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకోగా చెంచు పూజారులు స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని చెంచులు భక్తులు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## మ్యాండిటరీ పేరిట..
## గ్యాస్ ఏజెన్సీ దోపిడి

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మ్యాండిటరీ చెకప్ పేరిట, పట్టణంలో వినియోగదారుల నుంచి ముక్కుపిండి 200 రూపాయలు వసూలు చేస్తున్న ఏజెన్సీ వారు..? ఎందుకు 200 అని ప్రశ్నిస్తే..? ఇన్సూరెన్స్ అనే అబద్దాలు చెప్పుతూ మోసం చేస్తున్న..! సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఏజెన్సీ వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి మ్యాడిటరీ లో గ్యాస్ సిలిండర్ లను చెకింగ్ చేసే బాధ్యత నిర్వాహకులదే ఉంటుంది... చెకప్ పేరిట కన్స్యూమర్ల వద్ద 200 ఇవ్వాలి అని ఏజెన్సీ వారు అడుగగా.. లబ్ధిదారులు రూపాయలు ఎందుకు ఇవ్వాలని గట్టిగా అడిగితే.. ఏజెన్సీ తరఫున వస్తువుల్లోకి వచ్చిన వ్యక్తి దాటవేత్త ధోరణి అవలంబించడం విశేషంగా భావించవచ్చు.


**గ్యాస్ సిలిండర్లు పంపిణీలో కూడా ఏజెన్సీదోపిడి**

అచ్చంపేట పట్టణ కేంద్రంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు.. గ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ చేస్తూ.. ఒక్కొక్క లబ్ధిదారుని వద్ద డెలివరీ రూపంలో అధిక రుసుము పట్టణ కేంద్రంలో 20 నుంచి 25 రూపాయలు వసూలు చేయగా...మండలంలోని ఒక్కొక గ్రామం వద్ద వంద రూపాయలు రెండువందలు 150 ఇష్టానుసారంగా ముక్కు పిండి వసూలు చేస్తున్న? సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ డిటి హేమ్లా నాయక్, సరఫరాల శాఖ ఉన్నత అధికారులు గానీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు రేకిత్తిస్తున్నాయి. భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాకుడు ఆడిందే ఆటపాడింది పాటగా దోపిడికి పాల్పడుతున్నాడు. ఇదిలా ఉండగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనల మేరకు డోర్ డెలివరీ చేసేటప్పుడు ఎలాంటి అధిక రుసుము వసూలు చేయరాదని నియమ నిబంధనలు పౌర సరఫరాల శాఖల నుంచి ఉన్న, అదేమీ తమకు పట్టినట్టుగా ఏజెన్సీ నిర్వాహకుడి వ్యవహార శైలి ఉంది. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీ ని రద్దు చేయాలని అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజలు కోరుతున్నారు.

## గద్వాల జిల్లాలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత

**జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**

**గద్వాల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రశాంతంగా, నిర్భయంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని గద్వాల పట్టణం, అయిజ,శాంతినగర్,అలంపూర్ మున్సిపాలిటీలలో ఈ నెల 11న,మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించబడగా, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులు తమ,తమ మున్సిపాలిటీలలో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నుకునే ప్రక్రియ ఈ నెల16న,జరగనున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తోంది అని జిల్లా ఎస్పీ తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో,పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్(పూర్వం 144 సి.ఆర్.పి.సి)అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.ఈ నిబంధనల ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా గుమికూడడం పూర్తిగా నిషేధం.అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా అమలులో కొనసాగుతుందని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అన్ని ఆంక్షలను ఖచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్పీ హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికల పక్రియ అనంతరం అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,భారీ సభలు,బైక్ ర్యాలీలు,శోభాయాత్రలు,డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించి ఇట్టి ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికకు ప్రజాస్వామ్య బద్ధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# అలంపూర్‌లో భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు









**జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**

**అలంపూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

అలంపూర్ శ్రీ శ్రీ శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆలయపరిసరాలు,పార్కింగ్ ప్రాంతాలు,ప్రధాన రహదారులు, తుంగభద్ర నది తీరం వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందని, కీలక ప్రాంతలలో పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు పేర్కొన్నారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తుల రాకపోకలు సులభంగా యు సాగేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆటో సర్వీసులను పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించి, ఎక్కడా రద్దీ పెరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక మహిళా పోలీస్ సిబ్బందిని నియమించినట్లు, తుంగభద్ర నది వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక శాఖ,వైద్య బృందాలు,అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రథోత్సవం,ప్రధాన పూజా కార్యక్రమాల సమయంలో జనరద్దీ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు,సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,భక్తులకు మర్యాద పూర్వకంగా సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా శ్రీశ్రీశ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని,శ్రీ జోగుళాంబ అమ్మవారిని దర్శించుకొన్నారు.

# సోమశిల లో ఉన్న శివయ్య స్వామి దర్శనానికి పోటెత్తిన భక్త జనం





**కొల్లాపూర్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి**

మండల పరిధిలో ఉన్న సోమశిల గ్రామం శ్రీ లలితా సోమేశ్వర స్వామి పుణ్య క్షేత్రం ఉన్నది మహా శివరాత్రి ఆదివారము రోజు రావడం వలన భక్తులకు విశేషమని భక్త జనాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా సోమశిల దగ్గర సప్త నదులు కలుస్తాయి, ఇక్కడ సత్తనదులు కలవడానికి చరిత్ర ఉన్నది అని చుట్టుముట్టు పక్కల ఉన్న జనాలకు ఓ నమ్మకం. అక్కడ సముద్రంలో స్నానాలు చేస్తే చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తులకు ఓ నమ్మకం. స్నానాలు చేసి భక్తులు దగ్గరలో ఉన్న శ్రీ లలితా సోమేశ్వర స్వామిని దర్శించుకుంటారు ఇలాగే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ లలితా సోమేశ్వర స్వామి దర్శనానికి హైదరాబాదు నుండి భక్తులు రాయలసీమ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పోటెత్తిన భక్త జనాలు. పక్కల సముద్రము దట్టమైన అడవుల మధ్యల ఉన్న ప్రకృతి అందాలను తిలకించడానికి పిల్ల పాపలతో భక్తులు తరలివస్తారు. అనంతరం భక్తులు స్నానాలు జపాలు ముగించుకొని లలిత సోమేశ్వర స్వామిని దర్శనానికి బయలుదేరిన భక్త జనాలు. మహాశివరాత్రి సందర్భంగా కొల్లాపూర్ ఆర్టిసి బస్సు డిపో నుండి భక్తులకు బస్సు సౌకర్యాలు. చుట్టుముట్టు పక్కల ఉన్న భక్త జనాలు వాహనాల పైన అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో దర్శనాలు చేసుకున్నారు. లలిత సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్వారంలో దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న భోజనాలు ఏర్పాట్లు అదేవిధంగా భక్తులకు అన్ని వసతులు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శనం చేసుకోవడానికి భక్తులు తోసులాట ఇబ్బందులు కలగకుండా 200 మందిని ఒకసారి దర్శనానికి పంపే విధంగా ఏర్పాట్లు చేశారు. 20 నిమిషాలు బ్రేకు ఇచ్చి రెండోసారి మళ్లీ 200 మందిని శివయ్య స్వామి దర్శనానికి పంపుతున్నట్టు ఆలయ కమిటీ వివరించారు.

# భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి జాగరణ

**మల్దకల్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**

ఓం నమశ్శివాయ అంటూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలలో శివ పంచాక్షరి మంత్రం మార్మోగిపోయింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐదవ శక్తిపీఠం శ్రీ అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అలాగే జిల్లాలోని పలు శివాలయాలలో భక్తులు ఉపవాస దీక్షతో లింగార్చనలు బిల్వార్చనలు పంచామృతాభిషేకాలు నిర్వహించి రాత్రి జాగారం నిర్వహించి భక్తిని చాటుకున్నారు. ప్రముఖ హరిహరాదుల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం క్షేత్రపాలకుడైన శ్రీ ఈశ్వర ఆలయంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,భక్తులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు.



## జడ్చర్లలో వైభవంగా శ్రీ సంతూ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**-గిరిజన నాయకుల పిలుపు**



**జడ్చర్ల, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి**

జడ్చర్ల పట్టణంలో సోమవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంతూ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సేవాలాల్ జయంతి కమిటీ సభ్యులు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల నుంచి ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన ఉద్యోగులు, బంజారా యువ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు జడ్చర్ల పట్టణంలో భవ్య ర్యాలీ నిర్వహించి అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జయంతి వేడుకలను జరుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. బంజారా సమాజ ఐక్యతకు ప్రతీకగా, సేవాలాల్ మహారాజ్ ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహించనున్న ఈ వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు కౌన్సిలర్ చైతన్య చౌహన్, గోపాల్ నాయక్, గంగ్యా నాయక్, రమేష్ నాయక్, మాజీ ఎంపీపీ లక్ష్మి శంకర్ నాయక్, లోకేష్ నాయక్ తదితరులు కోరారు.

## మాజీ జెడ్పీటీసీ బాలకిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు

**-అంతిమయాత్రలో పాడె మోసిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య**

**చిన్నంబావి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) అంతిమయాత్ర శనివారం గ్రామాన్ని శోకసంద్రంగా మార్చింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య పాల్గొని స్వయంగా పాడె మోసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 2001--2005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య గారు ప్రజల కోసం నిరంతరం ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్లతో పాటు చిన్నంబావి మండల ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ఈ సందర్భంగా కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ,"బాల కిష్టయ్య ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడు. పేదల కోసం అంకితభావంతో పనిచేశారు. ఆయన లేని లోటు ఈ ఉమ్మడి మండలాల ప్రజలకు తీరని లోటు" అని అన్నారు. అంతిమయాత్రలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. బాల కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



# ముస్లింల గళానికి గౌరవం

## – డిప్యూటీ మేయర్ పదవి మైనారిటీ వర్గానికే ఇవ్వాలి”
## – సమాన భాగస్వామ్యంతోనే నగరాభివృద్ధి బలోపేతం అవుతుంది







**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**
ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవిని ముస్లిం వర్గానికి కేటాయించాలని ఆల్ పార్టీ ముస్లిం అడ్వైజరీ ఫోరం అధికార పార్టీని అభ్యర్థించింది. ఈ మేరకు ఫోరం సహ కన్వీనర్లు ఖాలిద్ నవీద్, మీర్ షోయబ్ అలీ, హాజీ సలీమ్ అడ్వకేట్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి ముస్లిం ప్రతినిధిత్వం గణనీయంగా పెరిగిందని వారు వివరించారు. మొత్తం 17 మంది ముస్లిం కార్పొరేటర్లు విజయం సాధించగా, అందులో కాంగ్రెస్ పార్టీకి చెందిన 9 మంది అభ్యర్థులు గెలుపొందడం విశేషమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మరియు ఎంఐఎం పార్టీలకు చెందిన మరో 8 మంది ముస్లిం కార్పొరేటర్లు కూడా విజయం నమోదు చేసుకోవడం నగర రాజకీయాల్లో ముస్లిం వర్గం ప్రాధాన్యతను స్పష్టంగా చూపుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి మహబూబ్‌నగర్ ముస్లింల మద్దతు కీలకంగా నిలిచిందని ఫోరం నాయకులు అభిప్రాయపడ్డారు. మైనారిటీ ప్రాబల్యం ఉన్న డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులు గణనీయ మెజారిటీలతో గెలవడం పార్టీపై ముస్లిం ఓటర్ల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాలనలో తగిన ప్రతినిధిత్వం కల్పించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణమని తెలిపారు. డిప్యూటీ మేయర్ పదవిని ముస్లిం వర్గానికి కేటాయించడం ద్వారా కార్పొరేషన్‌లో సమాన భాగస్వామ్యం బలోపేతం అవుతుందని, మైనారిటీ వర్గాల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది సామాజిక సమతుల్యతను కాపాడటమే కాకుండా నగరాభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం కార్పొరేషన్‌లో రాజకీయ చర్చలు జోరుగా సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించి నిర్ణయం తీసుకుంటుందని ఫోరం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముస్లిం కార్పొరేటర్లలో అనుభవం, సామాజిక సేవా దృక్పథం ఉన్న వ్యక్తికి అవకాశం కల్పిస్తే నగర పాలన మరింత సమగ్రంగా సాగుతుందని తెలిపారు. మొత్తం మీద 17 మంది ముస్లిం కార్పొరేటర్లు గెలుపొందిన ఈ ఎన్నికలు మహబూబ్‌నగర్ రాజకీయాల్లో కొత్త దశకు నాంది పలికారని, సమాన ప్రతినిధిత్వంతో ముందుకు సాగితే నగర అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని ఆల్ పార్టీ ముస్లిం అడ్వైజరీ ఫోరం పేర్కొంది.

# మహాశివరాత్రి అభిషేకాలతో భక్తిశ్రద్ధలో గూడెం

## –గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి–కొత్త జయశ్రీ దంపతుల ప్రత్యేక పూజలు



**చిన్నంబావి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామం మహాశివరాత్రి వేళ భక్తిశ్రద్ధతో ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది. గ్రామంలోని ప్రసిద్ధ పూర్వ శివాలయంలో ఆదివారం వందలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఒకే ప్రాంగణంలో 11 దేవాలయాలు వెలసిన ఈ పూర్వ శివాలయం మునీశ్వరులు తపస్సు చేసి ప్రతిష్ఠించినదిగా గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈ ఆలయంలో ఒకే చోట ఐదు శివలింగాలు, కాలభైరవుడు, దుర్గాభవాని, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలు ఉండడం విశేషం. ఈ ఆలయానికి అతి పురాతన చరిత్ర ఉందని స్థానికులు



పేర్కొన్నారు. కోనేరుకు సొరంగ మార్గ కథ శివాలయం పక్కనే ఉన్న పురాతన కోనేరుకు విశిష్టత ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. సుమారు 15 కిలోమీటర్ల దూరంలోని వెలగొండ గ్రామం వద్ద ఉన్న గట్టు నుంచి సొరంగ మార్గం ద్వారా ఈ కోనేరుకు నీరు చేరుతుందని పూర్వీకుల కథనం. పూర్వకాలంలో మునులు ఈ కోనేరులో స్నానం చేసి తపస్సు చేసి స్వామివారిని దర్శించుకునేవారని విశ్వాసం. కృష్ణా జలాలతో అభిషేకం
ప్రతి శివరాత్రి వేళ ఆలయానికి వందలాది మంది భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయానికి కొద్ది దూరంలో ప్రవహించే కృష్ణా నది జలాలను తీసుకొచ్చి శివలింగాలకు, అమ్మవారికి అభిషేకాలు చేయడం ఇక్కడి సంప్రదాయం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి -- కొత్త జయశ్రీ దంపతులు పాల్గొని అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, అష్టాయుష్షు, ఆరోగ్యం కలగాలని స్వామివారిని ప్రార్థించారు. దేవాలయ కమిటీ సభ్యులు:రొడ్డ బుచ్చన్న, సతీష్ యాదవ్, క్యాతూరి రాముడు, బాలకృష్ణ, రొడ్డ చిన్నకుర్మయ్య, మోహన్ యాదవ్, ఈశ్వరమ్మ, సింగోటం శోభ, పెద్ద నాగశేషులు, శ్రీకృష్ణ సాగర్, నాగయ్య చారి, వినయ్ యాదవ్, శ్రీకాంత్ సాగర్, మార్కం శ్రీశైలం యాదవ్, ఆర్ఎంపీ డాక్టర్ లక్ష్మోజి తదితరులు పాల్గొన్నారు. పలువురు మహిళలు, గ్రామ పెద్దలు, యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తులను ఆకట్టుకున్న గాయత్రి సహస్ర,దేదీప్య భరతనాట్యం





**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
యాదాద్రి, భువనగిరి జిల్లాలోని పేరు ప్రఖ్యాతలు పొందిన స్వర్ణగిరి దేవాలయంలో శనివారం నిర్వహించిన వెంకటేశ్వర్ల స్వామి బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అల్వాల్ లోని స్టూడియో ఫై డాన్స్ అకాడమీ శిష్యులు దేదిప్య,గాయత్రి సహస్రల భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. భరతనాట్యంలో శ్రీరామచంద్ర ప్రభు గీతానికి దేదీప్య బృందం చేసిన భరతనాట్యం, గణపతి గీతానికి గాయత్రి సహస్ర చేసిన భరతనాట్యానికి భక్తులు చప్పట్లతో అభినందించారు. ఈ సందర్భంగా స్టూడియో ఫై డైరెక్టర్ చాందిని మాట్లాడుతూ శాస్త్రీయ నృత్య ఆచార్య పూర్ణిమ ఆధ్వర్యంలో విద్యార్థులు చక్కగా ప్రదర్శన ఇచ్చారని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చిన్నారులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులు దేదీప్య, గాయత్రి సహస్ర తమ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. అల్వాల్ లోని జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి రెండవ తరగతి చదువుతున్నట్లు అన్నారు. పాఠశాల యాజమాన్య ప్రోత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మేయర్ ఎన్నికల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

## – ప్రజలు సహకరించాలి
## – గడియారం చౌరస్తా
## –అశోక్ థియేటర్ మార్గంలో తాత్కాలిక నిలిపివేతలు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ పట్టణంలో సోమవారం నిర్వహించనున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. మేయర్ పదవి ఎన్నిక కార్యక్రమం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరగనున్న నేపథ్యంలో ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు గడియారం చౌరస్తా నుండి అశోక్ థియేటర్ చౌరస్తా వరకు రాకపోకలకు తాత్కాలిక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర సేవల వాహనాలకు అనుమతి ఉంటుందని, ఇతర వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. పట్టణ ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి ఆంక్షలను పాటించి ఎన్నికల కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సహకరించాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు కోరారు.